జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 27 | నవంబర్ | 2025 ♦ పేజీలు : 6

## భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని తెలుసుకోవాలి

- ♦ అడిషనల్ డిసిపి ఏఆర్ కుమార్ స్వామి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక భారత రాజ్యాంగం ఔన్నత్యాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అడిషనల్ డీసీపీ ఏఆర్ కుమారస్వామి అన్నారు.రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనల మేరకు బుధవారం ఖమ్మం పోలీస్ హెడ్ క్వాటర్స్ పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించారు.రాజ్యాంగ ప్రవేశిక సామూహిక పఠనాన్ని చేపట్టారు.భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీకి గుర్తుగా ఏటా నవంబరు 26న 'జాతీయ రాజ్యాంగ దినోత్సవం'గా నిర్వహిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐ కామ రాజు,శ్రీశైలం,సురేష్,సాంబశివరావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు
- నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు
- పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు సాధారణ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు.పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గ్రామానికి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు,ఏ విడత పోలింగ్ ఉంటుంది, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు వెంటనే టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో నమోదు చేయాలని అన్నారు.టి-పోల్ వెబ్ సైట్, ఎన్నికల సందర్భంగా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించి ఫిర్యాదులను పరిష్కరించాలని అన్నారు.రెండు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని, పోలింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు,ఫర్నిచర్, పవర్ సరఫరా వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితా వివరాలను

మిగతా 2 లో...

## పారదర్శకంగా సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయాలి

- ♦ ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి
- ♦ కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టం అప్పీల్స్ పరిశీలించిన ఆర్టిఐ కమీషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక సమాచార హక్కు చట్టాన్ని పారదర్శకంగా అమలు చేయాలని ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు.కలెక్టరేట్ లో ఆర్టిఐ కమీషనర్,బుధవారం సమాచార హక్కు చట్టం దరఖాస్తులపై వచ్చిన అప్పిల్లను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో

మిగతా 2 లో...

## 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- ♦ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లా పరిధిలో 566 గ్రామ పంచాయతీ సర్పంచ్, 566 ఉప సర్పంచ్, 5168 వార్డు సభ్యుల ఎన్నిక 3 విడతల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడత డిసెంబర్ 11న 7 మండలాల్లోని 192 గ్రామాలు, 1740 వార్డులకు, రెండవ విడత డిసెంబర్ 14న 6 మండలాల్లోని 183 గ్రామాలు, 1686 వార్డులకు, మూడవ విడత డిసెంబర్ 17న 7 మండలాల్లోని 191 గ్రామాలు, 1742 వార్డులకు ఎన్నికలు జరుగుతాయని అన్నారు.రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పోలింగ్, కౌంటింగ్ ఒకే రోజు జరుగుతాయని, ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం రెండు గంటల తర్వాత అక్కడే కౌంటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.మొదటి విడత పంచాయతీలకు నవంబర్ 27న, రెండవ విడత పంచాయతీలకు నవంబర్ 30న, మూడవ విడత పంచాయతీలకు డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి 3 రోజుల పాటు నామినేషన్లకు, తర్వాతి రోజు నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటైన నామినేషన్ల ప్రకటన ఉంటుందని, మరుసటి రోజు అప్పీళ్లను స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ మొదటి విడత పంచాయతీలకు డిసెంబర్ 3, రెండవ విడత పంచాయతీలకు డిసెంబర్ 6, మూడవ విడత

మిగతా 2 లో...

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి...)

ప్రచురించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాలను జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు.జిల్లాలో ఉన్న ప్రింటర్లకు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయవద్దని ఆదేశాలు జారీ చేయాలని, ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని,ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమీషనర్ సూచించారు.ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ. (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు.ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి. కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి. ఎం.సి. అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే సందర్భంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులతో మాట్లాడుతూ టీ–పోల్ లో రిజర్వేషన్, పోలింగ్ లోకేషన్, పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్ వివరాలు అప్ లోడ్ చేయాలని అన్నారు. 63 క్లస్టర్ పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీలలో మొదటి విడత ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల,ఓటరు జాబితా గ్రామంలోని మూడు ప్రాముఖ్య ప్రదేశాలలో అతికించడం, స్థానికంగా పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో ర్యాలీలు, ఇతర సభ్యుల నిర్వహణకు అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం మార్కింగ్ చేయాలని అన్నారు. ఎన్నికల వ్యయ వివరాల నమోదు కోసం రేట్ లిస్ట్ ఫైనల్ చేసి పోటీ చేసే అభ్యర్థులకు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని అన్నారు.జిల్లాలో ఉన్న ప్రింటర్ లకు నోటిసులు జారీ చేయాలని, అనుమతి లేకుండా ఎటువంటి రాజకీయ సంబంధ నోటిసులు ముద్రణ చేయవద్దని అన్నారు. ఎన్నికల సంబంధించి బిల్లులు వెంటనే సమర్పించాలని, కలెక్టరేట్ లో జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.రాజకీయ పార్టీల, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలు ముందుగా ఎం.సి.ఎం.సి. అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో సీజ్ చేసిన డబ్బులు ఆధారాలు పరిశీలించి విడుదల చేసేందుకు అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ, పోలింగ్ వివరాలు, ఇతర ఎన్నికల సంబంధించిన వివరాలు ప్రతి మండలం నుంచి అప్ డేట్ చేసే విధంగా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఎన్నికలకు సంబంధించిన రిపోర్టింగ్ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం తప్పనిసరిగా అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలు, బ్యాలెట్ బాక్సులు,ఇతర పోలింగ్ సామాగ్రి మండల స్థాయిలో అందుబాటులో పెట్టాలని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ సిబ్బంది ,అధికారులు, పోలింగ్ సిబ్బంది, ఉద్యోగులు భాగస్వామ్యం కావద్దని సూచించారు.ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా,డీపీఓ ఆశాలత, డిఆర్డిఓ సన్యాసయ్య, ఎన్నికల నోడల్ అధికారులు, ఆర్డీఓ నరసింహారావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

వివిధ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ గత 2 సంవత్సరాల పాటు ఆర్టిఐ కమీషనర్ నియామకం కాకపోవడంతో చాలా కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కారం చేయాలనే ఉద్దేశ్యంతో జిల్లాల పర్యటన చేపట్టామని అన్నారు.ఆర్టిఐ చట్టంపై జిల్లా అధికారులకు అవగాహన కల్పించామని అన్నారు. అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేకుండా ప్రజలు కోరిన సమాచారం నిర్ణీత సమయంలో అందించాలని అన్నారు. ఆర్టిఐ చట్టం ప్రకారం అవగాహనతో అమలు చేస్తే అక్రమాలు తగ్గిపోతాయని అన్నారు.సామాన్యుడు చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. జిల్లా అధికారులు సమాచార హక్కు చట్టాన్ని తప్పనిసరిగా పాటిస్తూ పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి శాఖ తమకు వచ్చిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులను సకాలంలో డిస్పోజ్ చేయాలని అన్నారు. ప్రతి అధికారి తమ శాఖ పరిధిలో సమాచార హక్కు చట్టం దరఖాస్తుల వివరాలతో కూడిన రిజిస్టర్ మెయింటైన్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వాహనదారులకు కౌన్సిలింగ్

♦ - ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక మద్యం మత్తులో ప్రయాణం చేయడం ద్వారా తమ విలువైన ప్రాణాలు కోల్పోవడమే కాకుండా ఎదుటి వారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు.నగరంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన 39మంది వాహనదారులకు జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు ఆనంతరం కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు గురై ఎంతోమంది ప్రాణాలూ పోగొట్టుకుంటున్నప్పటికి వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం,వాహనం ఎటువైపు వెళ్తుందనే ధ్యాస లేకపోవడం, ఒకరు చేసే తప్పు వేరొకరి ప్రాణాల మీదకు తెస్తోందని అన్నారు, రహదారి భద్రతా నియమావళిని పాటించకుండా నిబంధనలను బేఖాతరు చేస్తూ వాహనాలు నడుపుతున్న వారి వల్లనే ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వివరించారు.

## ఫుట్ పాత్ పై వ్యాపారదారులను తొలగింపు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నగరంలో పాదచారుల మార్గాలను నడవటానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా ఉంచే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా,ఫుట్ పాత్‌ను ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలు, వాహనాలు మరియు ఇతర అడ్డంకులను డి ఆర్ ఎఫ్ సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది కలిసి సంయుక్తంగా తొలగించారు. ఫుట్ పాత్‌లపై వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం వల్ల పాదచారులకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ డ్రైవ్ నిర్వహించబడింది.పాదచారులు సులభంగా, ఇబ్బంది లేకుండా రాకపోకలు సాగించేలా ఈ చర్యలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని మున్సిపల్ అధికారులు తెలిపారు.

## 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి...)

పంచాయతీలకు డిసెంబర్ 9 మధ్యాహ్నం మూడు గంటల వరకు సమయం ఉంటుందని, అదే రోజున పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ ఖరారు చేసామని అన్నారు.గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కోసం 166 ఎస్టి (మహిళలు 75, జనరల్ 91), 110 ఎస్సీ (మహిళలు 48, జనరల్ 62), 54 బీసి (మహిళలు 24, జనరల్ 30), 236 అన్ రిజర్వ్డ్ క్యాటగిరి (మహిళలు 112, జనరల్ 124) లుగా రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని అన్నారు.ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 7 లక్షల 95 వేల 138 మంది ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకుంటా రని,708 పోలింగ్ లొకేషన్ లలో 5168 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, సర్పంచ్ ఎన్నికలకు 9 లక్షల 51 వేలు, వార్డు సభ్యుల ఎన్నికలకు 9 లక్షల 51 వేల బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేశామని,4894 జంబో, 852 మీడియం బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 566 రిటర్నింగ్ అధికారులు, 3442 పోలింగ్ అధికారులు, 4217 ఇతర పోలింగ్ అధికారులు, 15 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు,15 స్టాటిక్ సర్వేలైన్స్ బృందాలు, 76 జోనల్ అధికారులు, 25 టిఓటీ, 241 రూట్ అధికారులు నియమించామని, 20 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లు, 191 రిసెప్షన్ కేంద్రాలను, 566 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.సమస్యాత్మక ప్రాంతాలలో గుర్తించిన 1858 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ కు ఏర్పాట్లు చేశామని, 648 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదు నమోదు చేయాలనుకునే వారు 1077 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు ఎంసిసి కోడ్ అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రచార ఖర్చులను నమోదు చేసేందుకు ధరల లిస్టు సిద్ధం చేశామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా ఎం.సి. ఎం.సి. అనుమతి తీసుకోవాలని అన్నారు.ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, జర్నలిస్టులు, వివిధ వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కదం తొక్కిన సింగరేణి కార్మికులు

- కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా దద్దరిల్లిన సింగరేణి
- సత్తుపల్లి జి.ఎం కార్యాలయం ముందు ధర్నా
- జి.ఎం కు వినతిపత్రం ఇచ్చిన ఐక్య కార్మిక సంఘాల నాయకులు






**సత్తుపల్లి నవంబర్26(ప్రజా జ్యోతి)** స్థానిక సత్తుపల్లి పట్టణంలో కార్మిక భద్రతా చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చిన కేంద్ర నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు జే.ఏ.సీ ఐక్య కార్మిక సంఘాలు ధర్నా నిర్వహించారు.కార్మికుల హక్కులను రక్షించేందుకు రూపుదిద్దుకున్న అనేక కార్మిక చట్టాలను చెల్లాచెదురుగా చేసి , వాటిని నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, వాటి అమలును వెంటనే రద్దు చేయాలని జే.ఏ.సి ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ డిమాండ్ చేస్తూ సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు జే.ఏ.సీ కార్మిక సంఘాల నాయకులు,ఉద్యోగుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా,రద్దు చేయాలని ఆందోళన కార్యక్రమం నిర్వహించి, జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.సత్తుపల్లి కార్మిక నాయకులు మాట్లాడుతూ కార్మికులను తక్కువ జీతాలతో, హక్కులు లేని వాతావరణంలో కట్టుబానిస కార్మికులుగా మార్చేందుకు కార్పొరేట్ ప్రోత్సాహంతో కేంద్ర ప్రభుత్వం 29 కార్మికుల భద్రత చట్టాలను మార్చిందని,తీవ్రంగా విమర్శించారు. నాలుగు కోడ్స్ లో ఉన్న మార్పులు కార్మిక భద్రత, జీతభత్యాలు ,కార్మిక హక్కులు ,యూనియన్ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో కీలకమైన కార్మిక వర్గాన్ని బలహీనపరచే ఈ నిర్ణయం వెంటనే రద్దు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతికుమార్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ ,సిఐటియు ప్రతినిధి కార్తీక్ , ఐఎన్టీయూసీ నాయకులు నాగ ప్రకాష్ ,బాలాజీ, నాగేశ్వరరావు ,కోటి, ఏఐటీయూసీ నాయకులు భరణి ,నరసింహారావు, ప్రసాద్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి,ఎంపీ రఘురాం రెడ్డి సుడిగాలి పర్యటన





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనలతో పాటు, పలు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.కోటి రూపాయల అభివృద్ధికి అంకురార్పణ ఖమ్మం నగరంలోని 60వ డివిజన్ రామన్నపేటలో రూ. కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు.వివాహ వేడుకలకు హాజరు మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి మధిర పట్టణంలో వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి కుమార్తె వివాహానికి, ఖమ్మం నగరంలోని పుట్టకోటలో ఇరకబోయిన ముక్కంటి కుమారుని వివాహానికి, అలాగే చర్చి కాంపౌండ్, శ్రీరామ్ హిల్స్ ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.ఏదులాపురం మున్సిపాలిటీ రెడ్డిపల్లిలో పాపిట్ల శ్రీను కుమారుని, చెన్నబోయిన శ్రీను కుమార్తెల వివాహాలకు హాజరయ్యారు. కూసుమంచి మండలంలో కొత్తపల్లి మల్లయ్య, గోపె పెద్ద వెంకన్న కుమారుల, రాము కుమార్తె వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.పలు కుటుంబాలకు సానుభూతి మధిర మండలం దిడుగుపాడు గ్రామంలో ఇటీవల మరణించిన యన్నం కోటేశ్వరరావు తండ్రి కుటుంబాన్ని, వైరా పట్టణ కేంద్రంలో చనిపోయిన చింతనిప్పు సుధాకర్ కుటుంబాన్ని, అలాగే పోలా శ్రీను అమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.డీసీసీ అధ్యక్షురాలికి అభినందన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా నియమితులైన తోట దేవి ప్రసన్న కూసుమంచిలో మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆమెను అభినందించారు.

# సేవామార్గంలో యువకులు

- ఖమ్మం జిల్లా యువనేత, సామాజిక సేవకుడు బలుసు మురళీ కృష్ణ జన్మదినోత్సవ వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** : మా అభిమాన నాయకుడు బలుసు మురళి అన్న జన్మదినాన్ని పురస్కరించుకుని, అన్న పేరుతో పలు సేవా కార్యక్రమాలు చేపట్టాము. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల్లో అవసరమైన వారికి ఆహార సాయం అందించాము. అలాగే గాయత్రి రిహాబిలిటేషన్ సెంటర్‌లో ప్రత్యేక అవసరాలున్న చిన్నారులతో కలిసి కేక్ కట్టింగ్ నిర్వహించి,అవసరమైన వస్తువులను దానం చేసాము.అదే కాక, ఖమ్మం పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న నిరాశ్రయులకు ఆహార పంపిణీ,పేదలకు బ్లాంకెట్లు పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలను మా అన్న జన్మదినం సందర్భంగా నిర్వహించాము.ఈ అన్ని సేవా కార్యక్రమాల ద్వారా మా అన్న సేవాస్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడం మా లక్ష్యం. ప్రజల సేవ కోసం ఎల్లప్పుడూ ముందుండే మా అన్నకు దేవుడుఆరోగ్యం,సుఖసంతోషాలసర్వం ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో సాయి కృష్ణచైతన్య, కొమ్ము మహేష్, పసునూటి సురేష్, కొనపర్తి గోపి,పోలూరి భరత్ చౌదరి, బొబ్బల సాయికుమార్, కోమటిలి అభినవ్, తుంగల నాని వర్మ తదితరులు పాల్గొన్నారు.



# వెలుగుమట్లలోని నారాయణ జూనియర్ కాలేజీ అవకతవకలపై అధికారుల నిర్లక్షం తగదు... పీడీఎస్ యూ

- అవకతవకలు బయట పెట్టినా కదలని వ్యవస్థ ఆడిషనల్ కలెక్టర్ కి వినతి
- విద్యార్థుల కేకలు పట్టించుకోని అదనపు కలెక్టర్ పై పీడీఎస్ యూ మండి పాటు!



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక వెలుగుమట్ల నారాయణ జూనియర్ కాలేజీలో జరుగుతున్న తీవ్రమైన అవకతవకలు,విద్యార్థులపై అసభ్య ప్రవర్తన,అక్రమ అడ్మిషన్లు, అనధికారిక బ్రాంచ్ లు, అధిక ఫీజుల దోపిడీపై పీడీఎస్ యూ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చినా కూడా,విద్యార్థుల సమస్యలపై ఎలాంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరం. విద్యార్థుల భద్రత,భవిష్యత్తు వంటి కీలక అంశాలను కూడా వినలేని పరిస్థితిలో జిల్లా ఆడిషనల్ కలెక్టర్ ఉన్నారేమో అనిపిస్తోంది.ఖమ్మం డివిజన్ ప్రధాన కార్యదర్శి యశ్వంత్ కుమార్ నగర అధ్యక్షులు హరిచంద్ర ప్రసాద్ లు ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల కన్నీటి కేకలు వినిపించేంత వరకు అధికారులు నిద్రలో ఉన్నారా?" అని పీడీఎస్ యూ నాయకులు అధికారులను ప్రశ్నించారు.ఈ సందర్భంగా ఖమ్మం డివిజన్ ప్రధాన కార్యదర్శి యశ్వంత్ కుమార్ నగర అధ్యక్షులు హరిచంద్ర ప్రసాద్ లు పాల్గోని మాట్లాడుతూ విద్యార్థులపై అసభ్యకరమైన, అవమానకరమైన మాటలు ఉపయోగించిన అధ్యాపకులపై ఇప్పటికీ చర్యలు లేకపోవడం విద్యార్థుల్లో భయాన్ని కలిగిస్తోందని అయినా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు జిల్లాకలెక్టర్ అధికారులు స్పందించక పోవడం దుర్మార్గం అని అధికారుల పైన వారు మండి పడ్డారు. అదేవిధంగా, నారాయణ జూనియర్ కాలేజీ వెలుగుమట్లలోని క్యాంపస్ కు అనుమతి లేకుండా అడ్మిషన్లు ఇవ్వడం, తరగతులను ఇతర చోట్ల నిర్వహించడం, అనధికారిక బ్రాంచ్ లు నడపడం వంటి అంశాలపై కూడా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ, కలెక్టర్ కార్యాలయం స్పందించకపోవడం పట్ల పీడీఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధికారుల పైన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.కావున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి నారాయణ కాలేజీ లోని విద్యార్థుల పైన అసభ్య ప్రవర్తన చేసిన మ్యాథ్స్ లెక్చరర్ అధ్యాపకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ అనుమతి లేని నారాయణ కాంపస్ వెలుగు మాట్లా లోని బిల్డింగ్ లో అడ్మిషన్లను వెంటనే నిలిపివేయాలి.అక్రమంగా నడుస్తున్న బ్రాంచ్ లను తక్షణం సీజ్ చేయాలి.విద్యార్థుల ఫిర్యాదులపై స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి.చివరగా,వెంటనే సమగ్ర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ ఖమ్మం డివిజన్ నాయకులు తరుణ్, సిద్దు, అశోక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ బిజినెస్ లీడర్ నాగేంద్ర రెడ్డి తానికొండ కు అభినందన

- టాటా ఏఐఏ వార్షికోత్సవంలో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక జీవితంలో ఆర్థిక భద్రత కోసం జీవిత బీమా ఎంతో కీలకమని అడిషనల్ కలెక్టర్ వేణు గోపాల్ తెలిపారు.కొత్తగూడెం బ్రాంచ్ వార్షికోత్సవాన్ని మంగళవారం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అడిషనల్ కలక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ జీవిత బీమాను కేవలం పెట్టుబడి గా కాకుండా భవిష్యత్ లో ఆర్థిక సవాళ్లకు వ్యతిరేకంగా కుటుంబానికి ఇచ్చే గొప్ప భద్రతగా చూడాలని సూచించారు. ఇటీవల కొత్తగూడెం జిల్లా నుండి మొదటి చీఫ్ బిజినెస్ లీడర్ అయిన నాగంద్ర రెడ్డి తానికొండ తో పాటు కొత్తగూడెం బ్రాంచ్ లో ఉత్తమ లీడర్స్, అడ్వైసర్స్ నువ్వు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.బ్రాంచ్ మేనేజర్ సతీష్ జక్కుల మాట్లాడుతూ ఈ వార్షికోత్సవం లీడర్స్, అడ్వైసర్స్ లో కొత్త ఉత్సాహన్ని నింపిందని, భవిష్యత్ లో మరింత ఎక్కువ మందికి బీమా సేవలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రాము సుర,ముకుంద్,రాహుల్,రాములుపాషా,నాగలక్ష్మి, అనిల్,నవీన్,రమేష్ శివలీల,, ఆనంద్, దివ్య, రాందాస్, అనసూర్య, ప్రసాద్, కృష్ణ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక త్రివేణి పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని సంవిధాన్ దివస్ అని కూడా పిలుస్తారు, ఇది భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నవంబర్ 26న మన దేశంలో జరుపుకుంటారు. నవంబర్ 26,1949న, భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది, ఇది 26 జనవరి 1950 నుండి అమలులోకి వచ్చింది అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని స్వీకరించినందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం నవంబర్ 26 న మన దేశంలో 'సంవిధాన్ దివస్' అని కూడా పిలువబడే రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటారు.1949 నవంబర్ 26 న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది, ఇది 1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చింది.కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ 2015 నవంబర్ 19న ఈ ఉత్సవాలను నిర్వహించాలని భారత ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించింది నవంబర్ 26వ తేదీ పౌరుల్లో రాజ్యాంగ విలువలను పెంపొందించేందుకు ప్రతి ఏటా 'రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు పాటలు ఆటలతో అలరించారు. త్రివేణి పాఠశాల సిఆర్ఓ మురళి కృష్ణ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్ చార్లెస్, సందీప్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెజొనెన్స్ పాఠశాలలో భారత రాజ్యాంగా దినోత్సవ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** స్థానిక ఖమ్మం శ్రీనివాసనగర్ లోని రెజొనెన్స్ పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్,నీలిమా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డా బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి,రాజ్యాంగ విలువలను గౌరవించే ప్రతిజ్ఞ చేశారు. డైరెక్టర్ రాజ్యాంగం యొక్క మూలహక్కులు,కర్తవ్యాలు,ప్రజాస్వామ్య విలువలు,దేశాభివృద్ధిలో రాజ్యాంగ పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు రూపొందించిన పోస్టర్లు,నినాదాలు,ప్రసంగాలు,క్విజ్ కార్యక్రమాలు అందరి మెప్పు పొందాయి. రాజ్యాంగంపై నిర్వహించిన పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయాలి

♦ డీఎంహెచ్ఓ డాక్టర్ డి రామారావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బుధవారం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న సంవిధాన దినోత్సవం ను జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.రామారావు ముఖ్య అతిథిగా హాజరై, కార్యాలయ సిబ్బందితో కలిసి భారత రాజ్యాంగపు ప్రవేశిక ను ఘనంగా చదివించారు.అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విపులంగా వివరించారు.డా.రామారావు డి.ఎం.హెచ్.ఓ. తన సందేశంలో ముఖ్యాంశాలను వివరించారు.రాజ్యాంగం ప్రతి భారత పౌరుడికి లభించే హక్కులు, బాధ్యతలు, కర్తవ్యాలను స్పష్టంగా నిర్ధారించిన అత్యున్నత పత్రం రాజ్యాంగ ప్రవేశికలో పేర్కొన్న న్యాయం,స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతృత్వం వంటి విలువలు భారత ప్రజాస్వామ్యానికి పునాది స్థంబాలు.ప్రభుత్వం అమలు చేసే ప్రతి విధానం, ప్రతి కార్యాచరణ రాజ్యాంగ బలపరిచిన సూత్రాలను పాటించాలి.ఇందులో ఆరోగ్య శాఖకు ప్రత్యేక బాధ్యత ఉంది.ప్రజాస్వామ్యం అంటే కేవలం ఓటు హక్కు మాత్రమే కాదు.పౌరుడిగా నైతికత,బాధ్యత,సామాజిక చైతన్యం కూడా అత్యంత ముఖ్యం రాజ్యాంగ దినోత్సవం ద్వారా యువతకు, ఉద్యోగులకు, ప్రజలకు రాజ్యాంగ ఆత్మను చేరవేయడం,ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యం.సిబ్బంది తమ రోజు వారీ పనిలో ప్రజాసేవను రాజ్యాంగబద్ధమైన కర్తవ్యంగా భావించి, పారదర్శకత,నిజాయితీ,నిబద్ధతతో పనిచేయాలని ఆయన సూచించారు.కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు,వైద్యులు,పర్యవేక్షకులు, సిబ్బంది అంతా ఏకమనసుతో రాజ్యాంగ ప్రవేశికను చదివి, దేశ ప్రజాస్వామ్య విలువలను కాపాడే సంకల్పం వ్యక్తం చేశారు.డా.రామారావు ఈ సందర్భాన్ని స్మరించుకుంటూ,రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ సభ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం శాంతియుతంగా,దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు రాజ్యాంగం చూపిన దారిలో నడిచి,బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, డాక్టర్ మోరయ్య,డీఎంవో సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కో కో పోటీలకు విజేతల ఎంపిక

**కల్లూరు నవంబర్ 26 ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణం ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం ఎస్ జి ఎఫ్ కోకో అండర్ 14 సంవత్సరాల ఖమ్మం జిల్లా 22 మండలాల విద్యార్థిని విద్యార్థులు బాలబాలికల కోకో పోటీల టోర్నమెంట్ నిర్వహించారు. కోకో టోర్నమెంట్ పోటీలో విజయం సాధించిన జట్లకు ప్రధమ, ద్వితీయ, తృతీయ, చతుర్ధ స్థానాలను విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసి ఎంపికైనటు వంటి క్రీడాకారులను వికారాబాద్ లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుంది. టోర్నమెంట్ పాల్గొన్న క్రీడాకారులకు పీ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్టు , తానంకి శివాని, వలసాల బాలాజీ, అబ్బాస్ టీ హాసన్ క్రీడాకారులకు ఉచిత వసతి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కోకో పోటీలకు 22 మండలాల నుండి బాలబాలికలు 500 పాల్గొన్నారు. వందమంది పిడి





పిఈటిలు మరియు 50 మంది న్యాయ నిర్ణీతలు, ఖమ్మం జిల్లా పాఠశాలల క్రీడల సమైక్య కార్యదర్శి వై రామారావు క్రీడల కన్వీనర్ పత్తిపాటి నివేదిత టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడా బీమా, పసుపులేటి వీర రాఘవయ్య, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమిష్టి కృషితో టోర్నమెంట్ ని విజయవంతం చేసి సెలక్షన్ కమిటీ మెంబర్స్ గా పి. నరసయ్య, నక్క. వెంకటేశ్వర్లు, జి. రమాదేవి, పి. కవిత, ఎస్. రామారావు, పి. పవన్ కుమార్, ఏ కృష్ణ, ఎస్. ప్రసాద్, స్క్రీనింగ్ కమిటీ గా రాజకుమారి, తులసి, అనంతలక్ష్మి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ ఎస్కే. ముస్తఫా సహకారాలు అందించి టోర్నమెంట్ విజయవంతం చేయడం జరిగింది.

## వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి(Ex-AMC చైర్మన్) లక్ష్మితులసి దంపతుల కుమార్తె రమ్యకృష్ణారెడ్డి పెళ్లి వేడుకలకు హాజరైన మధిర ప్రెస్ క్లబ్.



**మధిర ప్రజా జ్యోతి** మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి(Ex-AMC చైర్మన్) శ్రీమతి లక్ష్మీ తులసి దంపతుల కుమార్తె రమ్యకృష్ణారెడ్డి వరుడు నాగార్జున రెడ్డి కి మధిర రెడ్డి గార్డెన్లో జరిగిన వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన మధిర ప్రెస్ క్లబ్ సభ్యులు. అనంతరం వారు దంపతులు ఇరువురిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాసరావు, గౌరవ సలహాదారు తమ్మవరపు బ్రహ్మం, అధ్యక్షులు జీవి, ప్రధాన కార్యదర్శి అరుణ్, కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు,శ్రీధర్, అర్జున్,వంగూరి గోపి, చారుగుండ్ల నరసింహమూర్తి,వాసు, పవన్,సుధీర్,జయ, విజయ్,మోహన్,గౌతమ్, కోటి,విజయ్ రాజు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఖమ్మం అర్బన్ మండల TSUTF కమిటీ ఎన్నిక



**ఖమ్మం ప్రజా జ్యోతి:** ఖమ్మం అర్బన్ మండల 12'వ మహాసభ సమావేశం మంగళవారం కామ్రేడ్ జియావుద్దీన్ గారి ప్రాంగణంలో UTF భవన్ ఖమ్మం నందు జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు గార్ల పర్యవేక్షణలో ఎన్నికల అధికారి సిహెచ్ రోజా నిర్వహించారు . మండల కమిటీ సభ్యులు ప్రతిపాదన మేరకు 2025- 26 సంవత్సరానికి గాను నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. TSUTF ఖమ్మం అర్బన్ మండల నూతన అధ్యక్షులుగా రాయబారపు రమేష్ ZPHS బల్లేపల్లి ప్రధాన కార్యదర్శిగా బియ్యని కృష్ణయ్య జడ్.పి.హెచ్.ఎస్ మల్లెమడుగు గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.నూతన కమిటీచే ఎన్నికల అధికారి సిహెచ్ రోజా జిల్లా అధ్యక్షులు రంజాన్ ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ప్రమాణస్వీకారం చేయించారు. మండల ఇన్చార్జి వల్లంకొండ రాంబాబు గారు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని ఎల్లప్పుడు ఉపాధ్యాయులు సంక్షేమం కోసం ముందుకు సాగుతామని వారు తెలియజేశారు. రాష్ట్ర నాయకులు జీవి నాగమల్లేశ్వరరావు, బండి నరసింహారావు గార్లు నూతన నాయకత్వానికి ధన్యవాదాలు .

## తల్లాడ లో శ్రీ సూరమాంబ కంఠమహేశ్వర స్వామి దేవాలయం కి శంకుస్థాపన

♦ భారీగా హాజరైనా గౌడ సంఘం కుల పెద్దలు, మహిళలు..



**తల్లాడ, నవంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సురమాంబ కంఠమహేశ్వర స్వామి దేవాలయానికి అర్చకులు రాజేష్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా శంకు ని ఊరేగింపు గా తల్లాడ పురవిధుల్లో తిరిగారు. అయితే గౌడ సంఘం పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆ తరువాత శంకుని అందరూ కలిసి పాలాభిషేకం చేసి పూజ కార్యక్రమంచేసారు.తధానంతరం శంకుస్థాపన మహోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ నీలాద్రి ఆలయ డైరెక్టర్ పెరిక. నాగేశ్వరావు (చిన్నబ్బాయ్ ),మాజీ ఉపసర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, మొక్క. బసవయ్య, అనుమోలు. క్రిష్ణ, ఇజ్జగాని. గోవింద్ రావు, మొక్క. క్రిష్ణ, గుండ్ల. నాగయ్య, బొడ్డు. వెంకటేశ్వర రావు, రామలక్ష్మణ్, పెరిక. కిరణ్, మొక్క. సైధులు, సమ్మెట. రామక్రిష్ణ, పెరిక. అయ్యప్ప, పెరిక. శ్రీనివాసరావు(బ్యాంకు ), మొక్క. రాంబాబు, పెరిక. క్రాంతి, సున్నం. తిరుపతి రావు, ఇజ్జగాని. రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆజాద్ విద్యాసంస్థల ఔదార్యం

- బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన సైదులు మాస్టార్ కుటుంబానికి ఆసరా.
- నాలుగు నెలల క్రితమే సైదులు మాస్టారు భార్య క్యాన్సర్ తో మృతి
- భార్య, భర్త అకాల మరణం చెందడంతో అనాథ అయిన కూతురు
- అనాథగా మారిన బాలిక అభ్యున్నతి కోసం
- ఆజాద్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం





**పాలేరు ఆర్.సి నవంబర్ 26 ప్రజా జ్యోతి** పాలేరు నియోజకవర్గ పరిధి లోని కూసుమంచి మండల కేంద్రం లోని ఆజాద్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఔదార్యం చాటుకున్నారు. ఆజాద్ విద్యాలయంలో ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయుడు షేక్ సైదులు ఇటీవల కాలంలో ఆకస్మిక మరణం చెందారు. సైదులు మాస్టార్ భార్య కూడా ఇటీవల క్యాన్సర్ వ్యాధితో మరణించింది. దీంతో వారి ఒక్కగానొక్క కూతురు అనాథగా మారింది. తల్లిదండ్రులను కోల్పోయిన బాలిక అభ్యున్నతి కోసం పాఠశాల యాజమాన్యం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో విరాళాలు సేకరించి సైదులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. గత 30సంవత్సరాలుగా ఇంగ్లీష్ బోధిస్తున్న సైదులు మాస్టార్ అకస్మాత్తుగా మరణించడంతో ఆయన ఒక్కగానొక్క కూతురు అనాథగా మారింది. ఎన్నో ఆశలు పెట్టుకుని తన కూతురుని ఉన్నతచదువులు చదివించాలనే సైదులు మాస్టార్ ఆశయం మధ్యలోనే కూలిపోవడంతో ఆజాద్ విద్యాసంస్థల చైర్మన్, అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జానీ మాస్టార్, విద్యాసంస్థల అకాడమిక్ డీన్ అజహరుద్దీన్ లు ప్రత్యేక చొరవతో తల్లితండ్రులను కోల్పోయిన బాలిక కోసం కూసుమంచి బ్రాంచ్ విద్యాసంస్థలో విద్యనభ్యసించిన పూర్వవిద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల సహకారంతో లక్షరూపాయలు సేకరించి బుధవారం అకాడమిక్ డీన్ అజహరుద్దీన్ కూతురు జన్మదినం సందర్భంగా సైదులు మాస్టార్ కూతురుకి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా అకాడమిక్ డీన్ అజహరుద్దీన్ మాట్లాడుతూ తమ విద్యాసంస్థలో సుధీర్ఘకాలంగా ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా ఎందరో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన సైదులు మాస్టార్ తన కూతురు భవిష్యత్తు కోసం అనేక సార్లు ఎంతో ఉన్నతంగా, ప్రయోజకురాలిగా తన కూతురును చూడాలని కలలు కనేవాడని గుర్తు చేసుకున్నారు. నేడు సైదులు మాస్టార్, తన భార్య అకస్మాత్తుగా మరణించడంతో అనాథగా మారిన ఆ అభాగ్యురాలిని ఆజాద్ విద్యాసంస్థలు అక్కున చేర్చుకున్నాయని అన్నారు. మామిళ్లగూడెం బ్రాంచ్ నుంచి కూడా ఆర్థికసాయం పెద్దమొత్తంలో బాలిక అమ్మమ్మ సమక్షంలో అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం బాలిక ఇంటర్మీడియట్ చదువుతుందని, భవిష్యత్తులో కూడా ఆమె విద్యావసరాలకు తమవంతుగా సాయం అందించడానికి ముందు ఉంటామని, సైదులు మాస్టార్ కలలు నిజం చేసేందుకు తమవంతుప్రయత్నం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ విద్యాసంస్థల ఎండీ జానీ మాస్టార్, అకాడమిక్ డీన్ అజహరుద్దీన్, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రఘురాం రెడ్డి





**మధిర, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మధిరలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ముందుగా జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. అనంతరం ఎస్సీ కాలనీ నందు పూర్ణకంటి విజయరాణి కుమారుడు మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం యన్నం కోటేశ్వరరావు తండ్రి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. పొంగులేటి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు, ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి, దేవిశెట్టి రంగారావు, కటికల సీతారాంరెడ్డి, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, ఎర్రగుంట రమేష్, అమరవాది సత్యనారాయణరెడ్డి, చావలి రామరాజు, శీలం వీర వెంకటరెడ్డి మొగిలి అప్పారావు, అయిలూరి జనార్ధన్ రెడ్డి, బానోతు రమణ, బండి వెంకటేశ్వర్లు, సోమా రవికాంత్, తమ్మిశెట్టి బాలకృష్ణ, చిలకా సత్యం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఏఈ గా బాధ్యతలు చేపట్టిన మహేందర్



**కల్లూరు నవంబర్ 26 ప్రజా జ్యోతి** కల్లూరు మండల విద్యుత్ శాఖ ఏఈ కందిమళ్ళ మహేందర్ బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. విద్యుత్ శాఖ సిబ్బంది స్వాగతించి శాలువాతో సన్మానించారు. రెండు సంవత్సరాలు పాటు స్థానిక విద్యుత్ శాఖ ఏఈ పనిచేసిన పి. వెంకట్ మైబాద్ జిల్లా విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగంలో ఏడి గా పదోన్నతి పై బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ గురునాథం, ఎస్ ఎల్ ఐ రవికుమార్ ఎల్ ఐ లు బత్తుల సత్యనారాయణ, హాసన్ బేగ్, వరికుటి రవికుమార్, లైన్మెన్లు శ్రీనివాసరావు లక్ష్మీనారాయణ స్పాట్ బిల్డర్లు చలమల శెట్టి కిరణ్, ఉబ్బన నగేష్, విజయ్ ఆపరేటర్లు ఆన్ మేడ్ సిబ్బంది పాల్గొన్నారు

## బెటాలియన్ లో భారత రాజ్యాంగ దినోత్సవం

**సత్తుపల్లి నవంబర్26(ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని గంగారం గ్రామంలో బుధవారం15వ బెటాలియన్ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కమాండెంట్ యన్. పెదబాబు భారత రాజ్యాంగ దినోత్సవం ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదితమైన రోజు అయిన నవంబర్ 26ను గుర్తుచేసుకుంటూ, రాజ్యాంగ విలువలు, పౌర హక్కులు, బాధ్యతలు, కర్తవ్యాలపై అవగాహన పెంపుతో దేశ భద్రత, శాంతి సమాధానాల పరిరక్షణలో పోలీసు విభాగం పాత్ర ఎంతో కీలకమైందని, ప్రతి సిబ్బంది రాజ్యాంగంలో పేర్కొన్న హక్కులు–కర్తవ్యాలను గౌరవిస్తూ సేవ చేయాలని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ అంజయ్య మాట్లాడుతూ మినిస్ట్రియల్ స్టాప్ ఆర్ ఐ లు , అర్ ఎస్ ఐ లు బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మధిర మైనార్టీ గురుకుల కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవ వేడుకలు





**మధిర ప్రజా జ్యోతి :** మధిర మైనార్టీ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవ వేడుకలు ప్రిన్సిపల్ షేక్ షమీమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దిశ దశను తెలియజేసిందని రాజ్యాంగం వల్ల భారత దేశంలో ఎస్సీ. ఎస్టీ .బీసీ మైనార్టీ ప్రజల స్వేచ్ఛగా సమానత్వంగా జీవిస్తున్నారని అన్నారు. భారత దేశంలో రాజ్యాంగం లేనప్పుడు దళితులు గిరిజనులు పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాశాక వారి జీవితంలో వెలుగులు వచ్చాయని ఈ సందర్భంగా తెలియజేశారు. భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగం గురించి తెలుసుకొని రాజ్యాంగాన్ని చదివి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలపై దృష్టి సారించాలని రాజ్యాంగాన్ని కాపాడి భవిష్యత్ తరాల కోసం పోరాటం చేయాలని . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఇంచార్జ్ లగడపాటి రవికుమార్ కాలేజీ కోఆర్డినేటర్ ఎండి అజారుద్దీన్ స్కూల్ ఇన్చార్జ్ ఎండి రఫీ సీనియర్ సోషల్ ఉపాధ్యాయులు వి దామోదర్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కస్నా తండలో బీసీలపై వివక్ష..సీపీఎం



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఖమ్మం రూరల్ మండలంలోని కస్నాతండా గ్రామంలో 1200 ఓట్లుకు ఎనిమిది వార్డులు కలవని ఎనిమిది వార్డుల్లో నాలుగు వార్డులు జనరల్ కు,నాలుగు వార్డులు ఎస్టీలకు కేటాయించడం జరిగిందని సీపీఎం పాలేరు డివిజన్ నాయకులు భూక్య నాగేశ్వరరావు అన్నారు.గ్రామంలో సుమారు 400 మంది బీసీ ఓటర్లు ఉన్నారని,400 మంది బీసీలు ఉన్న కనీసం జనాభా ప్రాతిపదికన రెండు వార్డులు కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు.ఇప్పటికైనా అధికారులు పున:పరిశీలన చేసి బీసీలకు జనాభా ప్రాతిపదికన వార్డులు కేటాయించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో బీసీలందరినీ ఐక్యం చేసి మండల పరిషత్ కార్యాలయము ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు ఊరు బండి చంద్రయ్య,అవిరేణి నాగరాజు,నాగుబండి రవి పాల్గొన్నారు.

## ఖో ఖో లో సత్తా చాటిన మధిర మైనారిటీ గురుకుల విద్యార్థులు



**మధిర ప్రజా జ్యోతి** కల్లూరు లో బుధవారం జరిగిన 69వ SGF జిల్లా స్థాయి అండర్-14 బాయ్స్ ఖో ఖో పోటీలలో మధిర మైనారిటీ గురుకుల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మధిర మండలానికి తృతీయ బహుమతి సాధించి పెట్టారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 14 బాయ్స్ ఖో ఖో సెలెక్షన్ లో వై. సాయి చరణ్ స్టేట్ కి ఎంపిక అయ్యాడు. విద్యార్థులను ఈవిధంగా స్టేట్ కు సెలెక్ట్ అయ్యేలా తీర్చి దిద్ది మార్గదర్శకులైన PET, S. అనురాధ PD, K. సైదులు విద్యార్థులను పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ Sk.షమీమ్ ,టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ అభినందనలు తెలియజేశారు

# పెను ప్రమాదంగా డివైడర్ల ద్వారం

**పాలేరు ఆర్.సి నవంబర్ 26 ప్రజా జ్యోతి** కూసుమంచి మండల కేంద్రంలోని ముత్తూట్ ఫైనాన్స్ ఎదురుగా రోడ్డు డివైడర్లో ఏర్పాటు చేసిన అనధికారిక చిన్న ద్వారం ప్రజల ప్రాణాలకే పెను ప్రమాదంగా మారుతోంది.ముత్తూట్ ఫైనాన్స్ నుంచి అవతలి వైపు ఉన్న కెనరా బ్యాంకు మెడికల్ షాపులు,అవతలి నుంచి పెద్ద పెద్ద మార్ట్, పోలీస్ స్టేషన్,పెట్రోల్ బంక్ కు ఇతర అవసరాల కోసం ప్రజలు ఈ అడ్డదారిని ఉపయోగిస్తున్నారు. రోడ్డు వెడల్పు లో భాగంగా గతంలో డివైడర్ నిర్మించేటప్పుడు ఓ షాపింగ్ మార్ట్ కోసం స్థానిక రాజకీయ నాయకుడు ఆర్ అండ్ బి అధికారులతో మంతనాలు జరిపి అనధికారిక ద్వారా ఏర్పాటు చేపించారని ప్రజలు ఆరోపిస్తున్నారు.అత్యవసరంలో ఉన్న ప్రజలు , పిల్లలు హడావుడిగా ఇరుమార్గాల్లో వచ్చే వాహనాల వేగాన్ని గమనించకుండా రోడ్డు దాటే ప్రయత్నంలో తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. దానికి కారణం ఈ మార్గంలో ఎటువంటి భద్రత ప్రమాణాలు, స్పీడు బ్రేకర్లు, రోడ్ క్రాసింగ్ లైన్లు, లేదా ట్రాఫిక్ నియంత్రణ సిబ్బంది లేకపోవడం వల్ల ఇది ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. గతంలోనూ ఈ మార్గంలో రెండు, మూడు ప్రమాదాలు జరిగాయి. హైవే తరహా వేగంతో వచ్చే వాహనాలకు పాదచారులను గమనించడం కష్టమవుతోంది.అధికారుల అలసత్వం వలన ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు ఈ ప్రమాదకరమైన ద్వారంపై దృష్టి పెట్టకపోవడంతో ప్రజల నుండి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదాలను నివారించడానికి అధికారులు తక్షణమే ద్వారం మూసివేయడం లేదా భద్రతా ఏర్పాట్లు,ఒకవేళ ద్వారం ఉంచదలిస్తే తప్పనిసరిగా ట్రాఫిక్ నియంత్రణ సిబ్బందిని నియమించడం, వాహనదారుల వేగాన్ని తగ్గించేందుకు హెచ్చరిక బోర్డులు, రంబ్లింగ్ స్ట్రిప్స్(స్పీడ్ బ్రేకర్లు) ఏర్పాటు చేయడం వంటివి చేయాలి. ప్రజలు సురక్షితమైన యూటర్న్ పాయింట్లు ఉపయోగించేలా అవగాహన కల్పించాలి. ప్రాణాల విలువ తెలియని అధికారుల అలసత్వం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వేరు కుళ్ళు తెగులు నివారణ చర్యలు కోసం రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- **ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్**



**పాలేరు ఆర్.సి నవంబర్ 26 ప్రజా జ్యోతి** ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రశాంత్, ఉద్యాన పరిశోధన స్థానం మల్యాల డాక్టర్ భాగ్యశాలి, కూరగాయల పరిశోధన స్థానం, హైదరాబాద్ జిల్లా ఉద్యాన అధికారి ఎంవి మధుసూదన్ పరిశ్రమ అధికారి డి.డి. ముత్యాలు మధిర, పాలేరు ఉద్యాన అధికారులు విష్ణు, అపర్ణ లోతో కలిసి వేరుకుళ్ళు తెగులు ఆశించిన మిరప పంటలను అధికారులతో కలిసి పరిశీలించారు. బుధవారం పాలేరు నియోజకవర్గ పరిధిలోనికూసుమంచి మండలం లోక్యతండ, కూసుమంచి, గోపాల్ రవు పేట ,బాచోడు గ్రామం తిరుమలాయపాలెం మండలం పరిధి లోని బచ్చోడు, బోనకల్ మండలంలో తోటి గుంట్లా గ్రామంలో పంటలను సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ వరకు ఉన్న వర్షాల వల్ల వేరు కుళ్ళు తెగులు ఎక్కువగా స్ప్రెడ్ అయిందని ఇప్పుడిప్పుడే నల్ల తామర పురుగు యొక్క ఉధృతి ప్రారంభం అవుతుంది కాబట్టి ఈ రెండు రకాల రోగాలకు సంబంధించి నివారణ చర్యలు **వేరు కుళ్ళు తెగులు నివారణ చర్యలు:** వేరు కుళ్ళు తెగులు నివారణ కు మొక్క మొదలలో చేసుకోవాల్సిన నివారణ చర్యలు 1. టెబూకోనాజోల్ @ లీటరు నీటికి 1 మి.లీ పొటాషియం ఫాస్ఫోనేట్ @ లీటరు నీటికి 3 మి.లీ ,2. మెటలాక్సిల్-ఎం + మాంకోజెబ్ @ లీటరు నీటికి 2.5 గ్రాములు, 3. ఫ్లూపైరామ్ @ లీటరు నీటికి 1.5 మి.లీ, 4. హెక్సాకోనాజోల్ @ లీటరు నీటికి 2 మి.లీ కాపర్ ఆక్సీక్లోరైడ్ @ లీటరు నీటికి 3 గ్రాములు పైన తెలిపిన రసాయనాలు మాత్రమే మొక్క మొదలలో వారం వ్యవధిలో మార్చి-మార్చి వేరు కుళ్ళు తెగులు ఆశించిన మొక్కకు దాని చుట్టుపక్కల నాలుగు ఐదు వరసలు కవర్ చేసుకుంటా పొయ్యాలని వారు వివరించారు. **నల్ల తామర పురుగులు నివారణకు:** 1. ఎకరాకు పది నుంచి 15 నీలి రంగు జిగురు హట్టాలు అమర్చుకోవాలి. 2.తర్వాత కానుగ నూనె, 5 మిల్లీ లీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.3.స్పినోసాడ్ 45 SC @ లీటరు నీటికి 0.3 మి.లీ లేదా స్పినెటోరామ్ 11.7 SC @ లీటరు నీటికి 1 మి.లీ ,4.బ్రోఫ్లానిలైడ్ 30 SC @ లీటరు నీటికి 0.16 మి.లీ లేదా ఫ్లూక్సామెటమైడ్ 10 EC @ లీటరు నీటికి 0.8 మి.లీ 5. టోల్ఫెన్‌పైరాడ్ 15 EC @ లీటరు నీటికి 2 మి.లీ లేదా ఫిప్రోనిల్ 5 SC @ లీటరు నీటికి 2 మి.లీ 6. సయాన్ట్రానిలిప్రోల్ 10.26% OD @ లీటరు నీటికి 1.25 మి.లీ లేదా స్పైరొటెట్రామాట్ 15.31 OD @ లీటరు నీటికి 0.8 మి.లీ లేదా ఏసిఫేట్ 95 SG @ లీటరు నీటికి 1.6 గ్రాములు నల్ల తామర పురుగులు నివారణకు పైన సూచించిన మందులను మాత్రమే మార్చి మార్చి వారం పిచికారీ చేసుకుంటే నల్ల తామర పురుగులను నివారించుకోవచ్చు అని వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు తెలిపారు.

# పాఠశాలలో అధ్యక్షా...! పిల్లలే ప్రజాప్రతినిధులుగా..

- ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా
- మాక్ పార్లమెంట్‌ఆకట్టుకున్న చిన్నారులు
- విద్యార్థులే ప్రజాప్రతినిధులుగా అదరగొట్టారు.
- సభా పర్వాన్ని నిర్వహించి ఔరా అనిపించారు.











**పాలేరు ఆర్.సి నవంబర్ 26 ప్రజా జ్యోతి** ప్రధానమంత్రిగా , రాష్ట్ర పతి, ప్రతిపక్ష నేతలుగా చిన్నారులు ఆకట్టుకున్నారు. అసలైన పార్లమెంట్ ను తలపించేలా వాడీవేడిగా చ్చలు జరిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కూసుమంచి ఉన్నత పాఠశాలలో బుధవారం మాక్ పార్లమెంట్ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి ఆధ్వర్యంలో అట్టహాసంగానిర్వహించారు.తొలుత ప్రజాప్రతినిధుల ప్రమాణస్వీకారంతో కార్యక్రమం ప్రారంభమైంది.అనంతరం స్పీకర్ ఎన్నిక జరిగింది. అధికార, ప్రతిపక్ష పాత్ర పోషించి సభ్యులు ప్రశ్నల వర్షం, అధికారపక్షం సమాధానాలతో సందడిగా సాగింది. ప్రతిపక్ష నాయకులు సంధించిన ప్రశ్నలకు అధికార పక్షం వారు దీటుగా సమాధానాలు ఇచ్చారు. సుదీర్ఘంగా చర్చలు జరిపారు. బిల్లులను ప్రతిపాదించి ఆమోదించారు. రాష్ట్ర పతి ప్రసంగం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి మాట్లాడుతూ మాక్ పార్లమెంట్ ఆసాంతం అసలైన పార్లమెంట్ తలపించిందన్నారు. మాక్ పార్లమెంట్ ద్వారా భారత రాజ్యాంగ విలువలు, పార్లమెంట్ సమావేశాలపై అవగాహన కలుగుతుందన్నారు. పార్లమెంట్ లో జరిగే చర్చలు వివిధ అంశాలను గురించి కులకశంగా తెలుసుకున్నారన్నారు. ఇటువంటి కార్యక్రమాల వలన నాయకత్వ లక్షణాలు అలవడుతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులను మాక్ పార్లమెంట్ నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ చూపిన సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు నూర్జహన్, శ్రీలక్ష్మి, నరేశ్, హరీశ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన పాలకవర్గం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బుధవారం చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన పాలకవర్గ సభ్యులు అధ్యక్షులుగా కురువెళ్ళ ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సోమ నరసింహారావు( జీ వై నరేష్ ),ఉపాధ్యక్షులుగా బత్తిని నరసింహారావు( బి ఎన్ ), సహాయ కార్యదర్శిగా బాదె రమేష్(రవి ) , కోశాధ్యక్షులుగా తల్లాడ రమేష్,సెంట్రల్ ఈసీ సభ్యులుగా మాటేటి కిరణ్ కుమార్,రాయపూడి రవికుమార్,వంగవీటి హరీష్,సుఖాసి శేషగిరిరావు, పోట్ల రామనాథం పదవీ బాధ్యత స్వీకరించినారు.ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు, కొప్పు నరేష్ కుమార్,మాజీ ప్రధాన కార్య దర్శులు శ్రీ మెంతుల శ్రీశైలం, గుర్రం ఉమామహేశ్వర రావు, భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి అన్ని శాఖల అధ్యక్ష,కార్యదర్శులు జనరల్ కార్యవర్గ సభ్యులు, సర్వ సభ్యులు పాల్గొన్నారు.